ఈ- కేవైసీ చేసుకోవాలి

దస్తురాబాద్,జనవరి 27: ఈ -కేవైసీ చేసుకోని రేషన్ లబ్ధిదారులు తప్పని సరిగా ఈ -కేవైసీ చేసుకోవాలని రేషన్ దుకాణాల అసోసియేషన్ మండలాధ్యక్షుడు కోట శ్రీనివాస్ సూచించారు. బోగస్ రేషన్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం చేపట్టిన ఈ -కేవైసీ ప్రక్రియ గడువు సమీపిస్తున్నదని, ఈ నెల 31 తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-కేవైసీ చేసుకోవాలని సూచించారు. ఈ-కేవైసీ చేసుకోని వారికి రేషన్ కట్ అవుతుందని, ఇప్పటికే అధికారులు స్పష్టం చేసినట్లు తెలిపారు.

రేపు విద్యార్థులకు పోటీలు

నిర్మల్ అర్బన్,జనవరి 27: ఆంగ్ల భాషలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, మరింత నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సోమవారం మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 13న జిల్లా స్థాయి, 19న ఉమ్మడి జిల్లా స్థాయి, 26న రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

రేపు ఎక్సైజ్ శాఖలో వాహనాలకు వేలం

నిర్మల్ అర్బన్,జనవరి 27: నిర్మల్ జిల్లాలోని వివిధ ఎక్సైజ్ స్టేషన్లలో జప్తు అయిన వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు 14 ద్విచక్ర వాహనాలు, 3 మోపెడ్లు, 2 ఆటోలకు వేలం వేస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలకు ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నిర్మల్ అర్బన్,జనవరి 27: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ అధ్యాపకుల సంఘం క్యాలెండర్‌ను శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ భీమారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పీ.జీ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అజయ్, కళాశాల యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ టీ అనిల్ కుమార్, తదితరులున్నారు.

ఆలయం నిర్మించాలి

నిర్మల్ అర్బన్,జనవరి 27: జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ ఇందిరమ్మ కాలనీలో రెండేళ్ల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు కూల్చిన పురాతన పోచమ్మ ఆలయాన్ని నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. గతంలో స్థానికులే కాకుండా, ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడా ఇక్కడికి వచ్చి బోనాలు సమర్పించేవారని తెలిపారు. శుక్రవారం ఇద్దరు భక్తులకు పోచమ్మ పూని, గుడి నిర్మించాలని చెప్పినట్లు స్థానిక భక్తులు పేర్కొన్నారు.

సేంద్రియ ఎరువు అమ్మకం

కుంటాల, జనవరి, 27 : మండలంలోని ఓలా గ్రామపంచాయతీ సెగ్రిగేషన్ షెడ్‌లో సేంద్రియ ఎరువు తయారు చేస్తున్నారు. శనివారం ఒక రైతుకు 2 క్వింటాళ్ల 500 కిలోల ఎరువును అమ్మినట్లు సర్పంచ్ ఖనీష్ ఫాతిమా తెలిపారు. గతంలో నాలుగు క్వింటాళ్ల ఎరువులను రైతులకు అమ్మినట్లు చెప్పారు.

దశాబ్దాల సమస్యలకు పరిష్కారం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- రూ.5.20 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు భూమిపూజ

రెంకోనివాగు బ్రిడ్జి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్, జనవరి 27: దశాబ్దాల కాలం నుంచి ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారమవుతున్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. పట్టణ శివారులోని ఖానాపూర్- తర్లపాడు రెంకొని వాగు వంతెన నిర్మాణ పనులకు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా నిర్మల్, మంచిర్యాల జిల్లాల ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్య తీరనున్నట్లు చెప్పారు. రూ. 5.20 కోట్లతో వంతెన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యానగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా వేద పండితులు మంత్రోచ్ఛాణలతో సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కౌన్సిలర్లు కావాలి సంతోష్, రాజురా సత్యం, ఆర్ అండ్ బీ డీఈ మల్లారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య, నాయకులు షబ్బీర్‌పాషా, అమానుల్లాఖాన్, రమేశ్, ఆర్‌అండ్‌బీ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ ప్రారంభం

ఖానాపూర్ టౌన్, జనవరి 27: ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానలో 5 పడకల డయాలసిస్ సెంటర్‌ను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు శనివారం ప్రారంభించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ కిశోర్ కుమార్, నాయబ్ త హసీల్దార్ మంజుల, మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, డీసీహెచ్ఎస్ దేవేందర్ రెడ్డి, సూపరింటెండెంట్ వంశీమాధవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, దయానందర్, పుష్పాల శంకర్, జంగిలి శంకర్, రాజు నాయక్, షబ్బీర్ పాషా, యుసుఫ్‌ఖాన్ ఉన్నారు.

మండలంలోని సుర్జాపూర్ నుంచి సదర్మాట్ అయకట్టు వరకు రూ. 2 కోట్లతో 3.8 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప్రారంభించారు. డీఈ శంకరయ్య, ఎంపీడీవో మల్లేశం, మెడంపల్లి సర్పంచ్ రాజేందర్ నాయక్, జంగిలి శంకర్, దయానంద్, గంగనర్సయ్య, మాజిద్ తదితరులున్నారు.

ముగిసిన మహాలక్ష్మీ జాతర

- అట్టహాసంగా కుస్తీ పోటీలు
- విజేతలకు బహుమతుల అందజేత

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్

తానూర్, జనవరి, 27 : మండలంలోని మొగిలి గ్రామంలో మహాలక్ష్మీ జాతర శనివారం ముగిసింది. ఆలయంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుస్తీ పోటీలను తిలకించారు. కుస్తీ పోటీల్లో గెలిచిన మల్లయోధులకు ప్రథమ బహుమతి రూ 7051, ద్వితీయ బహుమతి రూ 5051 అందజేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత గ్రామానికి మొదటి సారిగా రావడంతో ఎమ్మెల్యే రామారావుపటేల్‌కు గ్రామస్తులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కుస్తీ పోటీల్లో మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల నుంచి మల్లయోధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాదవ్ పుండలిక్, ఎంపీటీసీ సిరిమొల్ల లక్ష్మణ్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు లచ్చన్న, నాయకులు జ్ఞానేశ్వర్, భీంరావ్‌పటేల్, లక్ష్మణ్, కారోబార్ భుజంగ్, నాయకులు శివాజీపటేల్, చక్రధర్ పటేల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి దేవేంద్రబాబు

కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

భైంసా, జనవరి, 27 : కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని భైంసా న్యాయమూర్తి దేవేంద్ర బాబు అన్నారు. శనివారం కోర్టులో ముధోల్ నియోజకవర్గానికి చెందిన పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులను, వాటి వివరాలను తెలుసుకొని విచారణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇందులో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

ప్రశంసపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నిర్మల్ టౌన్, జనవరి 27: పట్టణంలోని అక్షర అభియాన్ సలాం సైనిక సంఘం ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని కిడ్స్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు పుస్తక వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 17 మంది విద్యార్థులు పాల్గొనగా, అక్షర అభియాన్ నిర్వాహకురాలు లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. నిర్వాహకులు కిరణ్మయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, కరస్పాండెంట్ గీతాంజలి, తదితరులున్నారు.

పల్లె పల్లెకూ బీజేపీ

నిర్మల్ టౌన్, జనవరి 27: పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో వెంటనే ప్రారంభించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని నిర్మల్ ఎ మ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి నివాసభవనంలో 'చలో పల్లెకు పోదాం అభి యాన్' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరిద్దామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి , జిల్లా అధ్యక్షులు అంజుకుమార్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రాజేశ్వర్ రెడ్డి, నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, గంగాధర్, మల్లికార్జున్‌రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులున్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షుడు

నిర్మల్ టౌన్, జనవరి 27: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రెసిడెంట్‌ను కలిసిన శ్రీహరిరావు పూలబొకేను అందించారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

CHANGE DATE OF BIRTH

★I, DURGAM SHREYAS, S/o. Durgam Swamy, R/o. Vill: Goleti, Teh: Rebbena, State: Telangana. Change My Date of Birth from 05-05-2018 to 05-03-2018 vide affidavit 06-01-2024, Aadhar Card Birth Certificate.
NT-08585

CHANGE OF NAME

By This deed, I The undersigned **GIRI SHOBHA LATHA W/o. GIRI RAMKISHAN,** Plot No.645, Shanthi Nagar, Gayatri Township, Nirmal Dist. 504106 Telangana State, have changed my name to **GIRI SHOBHA W/o. GIRI RAMKISHAN** for all future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నిర్మల్ అర్బన్,జనవరి 27: జిల్లా ప్రజలకు షీటీం అందిస్తున్న సేవలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సుమాంజలి అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జానకీ షర్మిల ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, షాపింగ్ మాల్‌లో మహిళలకు శనివారం అవగాహన కల్పించారు. ఆకతాయిలు ఎవరైనా వేధించినట్లయితే డయల్ 100కు గాని షీటీం 8712659550కు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన లింకులను ఓపెన్ చెయ్యవద్దని తెలిపారు. షీటీం కానిస్టేబుల్ రమాదేవి, మహిళా హోంగార్డు రమాదేవి తదితరులున్నారు.

కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్ననాయకులు

నేతాజీ యువజన సంఘం కార్యవర్గం

భైంసా, జనవరి, 27 : నేతాజీ యువజన సంఘం కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సట్లవార్ సాయినాథ్, ఉపాధ్యక్షుడిగా మామిడోల్ల స్వామి, కార్యదర్శిగా దోమకొండ రాజు, కోశాధికారిగా ఆరుట్ల శ్రీనివాస్, సలహా సభ్యుడిగా డా. ముత్యం రెడ్డిని ఎన్నుకున్నారు. వీరిని పలువురు పూలమాల శాలువాతో సన్మానించారు. కాండ్లి సాయినాథ్, రావుల పోశెట్టి, భోజన్న, చక్రపాణి, విఠల్, రవి, చిన్నగట్టు, తదితరులున్నారు.

రక్తదానం చేసిన యువకుడు

భైంసా, జనవరి, 27: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో తానూర్ మండలానికి చెందిన ఓ గర్భిణికి రక్తం అవసరం ఉండడంతో ఐక్యతా సేవా సమితి సభ్యులు బ్లడ్ గ్రూపులో పోస్ట్ చేశారు. వెంటనే స్పందించిన కునాల్ ముందాడ దవాఖానకు చేరు కొని రక్తం అందించాడు. పలువురు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

లక్ష్మణచాంద, జనవరి 27: పది, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్మణచాంద సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ ఏడాది కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రత్యేకాధికారి నవిత, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ఖానాపూర్ రూరల్, జనవరి 27: ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రారంభమైంది. అయా గ్రామాల్లో డీఆర్పీల అధ్వర్యంలో ఆడిట్ బృందాలు గ్రామాల్లో పరిశీలన చేసి గ్రామ సభలను నిర్వహించి నివేదికలపై చర్చించారు. అయా గ్రామాల్లో మాస్టర్లలో తప్పుడు సంతకాలు, ఒకరికి బదులు మరొకరు పనికి వెళ్లడాన్ని గుర్తించారు. దిలావర్‌పూర్, సత్తనపల్లి, మస్కాపూర్, సుర్జాపూర్, బావాపూర్ గ్రామా ల్లో నిర్వహించిన గ్రామ సభల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

ముధోల్, జనవరి, 27: స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లను ఎంపీపీ అయేషా, ఎంపీటీసీలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నెల 31తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుండడంతో ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని తెలిపారు. సేవ చేసే భాగ్యం అందరికీ ఉండదని, అభివృద్ధి చేస్తేనే విలువ ఉంటుందని పేర్కొన్నారు.

వైద్యుడి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న వైద్యులు రమేశ్ రెడ్డి

నిర్మల్ అర్బన్,జనవరి 27: కుభీర్ మండలంలోని సిరిపెల్లి గ్రామానికి చెందిన ఆమ్రాజీ -జయశీల దంపతుల కుమార్తె సంకీర్తన ఇటీవల ఉచిత మెడికల్ సీటును సాధించింది. పేద కుటుంబంలో ఉంటూ చదువుల్లో రాణించి ఎంబీబీఎస్ సీటు సాధించిన సంకీర్తన ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న తిరుమల నర్సింగ్ హోం వైద్యులు రమేశ్ రెడ్డి శనివారం రూ.25 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్‌లో ఉన్నత చదువులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాయకులు కత్తి నరేందర్, కత్తి సుధాకర్, తదితరులున్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

శివలింగంను సన్మానిస్తున్న మండల అధికారులు, నాయకులు

భైంసాటౌన్. జనవరి, 27: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఏపీవోగా అవార్డు అందుకున్న శివలింగంను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో శాలువా, పూలమాలల తో మండల అధికారులు, నాయకులు సన్మానించారు. మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాలకృష్ణా రెడ్డి, ఎంపీపీ రజాక్, ప్రకాశ్, నాయకులు సచిన్, భూమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్ టౌన్, జనవరి 27: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు అన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు, యూనివర్శిటీల్లో ఖాళీలను భర్తీ చేయాలని, విద్యార్థులకు మౌలిక సదుపాయలు కల్పించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. నాయకులు సత్యనారాయణ, శేఖర్, సంతోష్, భూమ్రాన్, ఉన్నారు.

జాతీయ స్థాయి సదస్సుకు వైద్యులు

సదస్సులో పాల్గొన్న వైద్యులు

నిర్మల్ అర్బన్,జనవరి 27: కేరళలోని కొచ్చిన్‌లో నిర్వహిస్తున్న 61వ చిన్న పిల్లల వైద్య నిపుణుల జాతీయ సదస్సుకు జిల్లా నుంచి సీనియర్ వైద్యులు అప్పాల చక్రధారి, రమేశ్ రెడ్డి హాజరయ్యారు. ఈనెల 28వ వరకు సదస్సు కొనసాగుతుందని తెలిపారు. కౌమార దశలో, యువతీ యువకులకు వచ్చే అనేక వ్యాధుల గురించి దేశ విదేశాల నుంచి వచ్చిన నిష్ణాతులైన ఆచార్యులు, ఉపన్యాసకులు వివరించారు. చిన్నపిల్లల్లో వచ్చిన చెంప గడ్డలపై వైద్యులు శనివారం వివరించినట్లు తెలిపారు.

బడిలో బ్లడ్ టెస్ట్

- 8 నుంచి 12 వరకు చదివే విద్యార్థులకు వైద్య పరీక్షలు
- ఎనిమిది ఆర్బీఎస్కే బృందాలు ఏర్పాటు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

నిర్మల్ చైన్‌గేట్, జనవరి,27: జిల్లాలో 'ఎనిమియాసే ముక్త్' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. కరోనా కారణంగా మూడేళ్లుగా రక్త పరీక్షలు నిలిపివేశారు. పోషకాహార లోపం కారణంగా చాలా మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. కాగా, ఈ నెల 24 నుంచి విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించేందుకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.

రక్తహీనత లక్షణాలు

తరచుగా తలనొప్పి రావడం, కళ్లు తిరగడం, నిద్రపట్టకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఛాతిలోనొప్పి, వేగంగా గుండె కొట్టుకోవడం, ఊపిరితీసుకోవడంలో ఇబ్బంది, అలసట, చిన్నచిన్న పనులకే నీరసించిపోవడం, ఏకాగ్రత తగ్గిపోవడం, నాలుక చర్మం పాలిపోయినట్లు కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

రక్తహీనత నివారణకు చికిత్స

రక్తహీనత గుర్తించిన పిల్లలకు అవసరమైన చికిత్స అందించేందుకు వైద్యాధికారులు చర్యలు చేపడుతున్నారు. రక్తహీనత ఉన్న పిల్లలకు అవసరమైన పోలిక్ ఆసిడ్, ఐరన్ మాత్రలను అందిస్తారు. నులిపురుగుల నిర్మూలన కోసం పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహించడంతో పాటుగా అల్బెండాజోల్ మాత్రలను మింగిస్తారు. ఐరన్ అధికంగా లభించే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు రక్తహీనత వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పిస్తారు.

ఆర్బీఎస్కే బృందాల ద్వారా..

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి 12 వతరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించేందుకు వైద్యాధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందుకు 8 ఆర్బీఎస్‌కే బృందాలు ఏర్పాటు చేశారు. ఒక్కో బృందం రోజుకు వంద మందికి పరీక్షలు నిర్వహించనున్నది. మొత్తంగా 28,956 మంది విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించాలనేది లక్ష్యంగా నిర్ణయించారు.

రక్తహీనత నివారణే లక్ష్యం

జిల్లాలో రక్తహీనత నివారణే లక్ష్యంగా ఎంచుకున్నాం. పాఠశాలలో ఎనిమిది నుంచి 12 వ తరగతి వరకు చదివే విద్యార్థులందరికీ రక్తపరీక్షలు నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టాం. ఆర్బీఎస్కే బృందాల ద్వారా ప్రతి పాఠశాలను సందర్శించి రక్తపరీక్షలు నిర్వహిస్తున్నాం. పిల్లల్లో రక్తపరీక్షలు నిర్వహించడం వల్ల వారి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని గుర్తించి తగు చికిత్స అందించడానికి ఆస్కారం ఉంటుంది. భవిష్యత్తులో రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పిస్తాం. -డా. ధన్‌రాజ్, జిల్లా వైద్యాధికారి, నిర్మల్

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలే

నిర్మల్ అర్బన్, జనవరి 27: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి తమ వాహనాలను నడపాలని జిల్లా రవాణా శాఖ అధికారి అజయ్ కుమార్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లాలోని పలు పాఠశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వాహన డీలర్లతో ర్యాలీ నిర్వహించారు. జిల్లాలో ఫిబ్రవరి 14వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న రవాణా శాఖ అధికారులు

రేపు మండల సర్వ సభ్యసమావేశం

దిలావర్‌పూర్ జనవరి 27: దిలావర్‌పూర్ మండల సర్వ సభ్యసమావేశం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మోహన్, ఎంపీపీ అక్షర తెలిపారు. ఈ సమావేశాన్ని ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు తప్పని సరిగా హాజరవ్వాలని కోరారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తమ తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

నో బ్యాగ్ డే

పెంచికల్‌పాడ్‌లో పంట పాలాలను సందర్శిస్తున్న విద్యార్థులు

కుంటాల, జనవరి, 27 : మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎల్లన్న, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

భైంసా, జనవరి, 27 : ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ కుమారుడు, అనారోగ్యంతో బాధపడున్నాడు. ఇటీవల శస్త్రచికిత్స కా వడంతో శనివారం బీఆర్ఎస్ నాయకులు డా. కిరణ్ కుమార్ కొమ్రెవార్ పరామర్శించారు.

బాధిత కుటుంబానికి సాయం

భైంసాటౌన్, జనవరి, 27: మండలంలో గత నెలలో సిలిండర్ పే లి దుర్పతాబాయి మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులకు మైత్రి ఇండెన్ గ్యాస్ సప్లయర్స్ ఉచితంగా సిలిండర్, స్టౌను శనివారం అందజేశారు. వైస్ ఎంపీపీ నర్సారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అమేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్

భైంసాటౌన్, జనవరి, 27 : మండంలోని మిర్జాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా 8, 9వ తరగతి విద్యార్థులకు జ్ఞాన పరీక్షను నిర్వహించారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్, కడారి ధశరథ్, విద్యార్థులు పాల్గొన్నారు.